

మధిర సభలో వేదికపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి సంభాని, ఎంపీ నామా, పార్టీ నేత ఆర్జేసీ కృష్ణ

# మధిరకు మస్తు జనం

## ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్



గుండెల నిండా అభిమానంతో గులాబీ జెండాలు చేబూని.. మెడలో కండువా ధరించి సభకు బైలెల్లారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో సభా ప్రాంగణం నిండు కొండలా మారింది. మంగళ వారం మధిరలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ జన జాతరను తలపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు అభిమానంతో చప్పట్లు, కేరింతలు కొట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

- నమస్తే నెట్‌వర్క్







జాతరలా తరలివచ్చిన ప్రజలు

సీఎం కేసీఆర్ ప్రసంగానికి చప్పట్లు, కేరింతలు



వేదికపై గాయని మధుప్రియ ఆటాపాట



సభలో నినాదాలు చేస్తున్న మహిళలు



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వీడియో తీస్తున్న ప్రజలు



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న మహిళలు



జై కేసీఆర్.. జై జై కేసీఆర్



నినాదాలు చేస్తున్న మహిళలు



మధిర ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహిని





వైరా ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్







వైరాలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

# హోరెత్తిన వైరా

సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం
'జై కేసీఆర్.. జై జై కేసీఆర్' అంటూ నినాదాలు
సభ సక్సెస్‌తో గులాబీ శ్రేణుల్లో జోష్

వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చారు. ఉదయం నుంచే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా బయలుదేరి రావడంతో సభా ప్రాంగణం హోరెత్తింది. మధ్యాహ్నం 3 గంటలకు సభకు హాజరైన సీఎం కేసీఆర్ వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేయడంతో ఆనందంతో మురిసిపోయారు. 'జై కేసీఆర్.. జై జై కేసీఆర్.. జయహో కేసీఆర్' అంటూ ప్రజలు నినాదాలు చేశారు. వైరా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బానోతు మదన్‌లాల్‌ను గెలిపించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది.

– నమస్తే నెట్‌వర్క్







వేదికపై కళాకారుల ఆటాపాట



సభా ప్రాంగణం నిండిపోవడంతో బారికేడ్ల బయట ఉన్న జనం



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న జనం



ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన మహిళలు